بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 11.03.2016 (Telugu)

**అల్లాహ్ తఆలాకు ఇష్టము లేని ప్రతి విషయము అయిష్టమైనదే. నీచమైన ప్రవర్తనలను వీడనంత వరకు పవిత్ర మనసు ఎక్కడ లభించును. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక దుష్టత్వ బీజము యుండును. అదే అతని షైతాన్. దానిని హతమార్చనిదే పని పూర్తి కాదు.**

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 11.03.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ **అన్నూర్** అధ్యాయములోని 21వ సూక్తిని పఠించిరి.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ؕ وَمَنْ يَّتَّبِعْ خُطُوٰتِ الشَّيْطٰنِ فَاِنَّهٗ يَاْمُرُ بِالْفَحْشَآءِ وَالْمُنْكَرِ ؕ وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ مَا زَكٰى مِنْكُمْ مِّنْ اَحَدٍ اَبَدًا ۙ وَّلٰكِنَّ اللّٰهَ يُزَكِّىْ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ

అనగా ఓ విశ్వాసులారా! షైతాన్ అడుగుజాడలపై నడువకుము. ఎవేరని షైతాన్ అడుగుజాడలపై నడిచినచో అతడు నిశ్చయముగా అశ్లీల, అయిష్టమైన విషయములను ఆదేశించును. అల్లాహ్ దయానుగ్రహము, కనికరమే మీ పై యుండనిచో మీలో నుండి ఒక్కరు కూడ ఎన్నడు పవిత్రులు కాలేరు. కాని అల్లాహ్ కోరువానిని పవిత్రునిగా చేయును. అల్లాహ్ సర్వశ్రవణ సమర్థుడు, సర్వజ్ఞుడు.

ఆది నుండి షైతాన్ మానవుని శత్రువు, తుది వరకుండును. అందులో సదా యుండు ఏదో ఒక శక్తి యున్నందుకు కాదిది. ఎందుకనగా మానవుడు జన్మించినప్పుడు అల్లాహ్ తఆలా దానికి స్వాతంత్ర్యము ప్రసాదించి అధికారమిచ్చెను. తన దాసులు దాని నుండి సురక్షితముగా యుందురని అల్లాహ్ తఆలాకు తెలుసు. షైతాన్ ముందుకు వచ్చి పోరాడడం లేదు కనుక ఈ శత్రుత్వము ఏదో బహిరంగ శత్రుత్వము కాదు. వివిధ సాకులు, కుట్రలు, ప్రాపంచిక ఈర్ష్యలతో మానవుని అహంకారమును రెచ్చగొడుతు మానవున్ని సత్కార్యముల నుండి దూరము చేయును. షైతాన్ దేవునితో ఇట్లనెను. నీవు మానవున్ని ఏ స్వభావముతో పుట్టించితివో అనగా రెండు వైపుల అతను ఆకర్షితుడగుటట్లు అతని స్వభావము గలదు. కనుక దుష్కార్యముల వైపు అతను ఎక్కవ దృష్టి సారించును అందుకే నేను అతన్ని నా వెనుక నడిపించుకొందును. నీవు నాకు అనుమతిచ్చినచో ప్రతి దారి నుండి నేను అతనిపై దాడి చేయుదును. ప్రతి దారి నుండి అతన్ని మోసము చేయుదును. కాని నీ నిజమైన దాసులు, స్వచ్ఛమైన దాసులు నా దాడి నుండి తప్పించుకొందురు. వారిపై నా ఏ దాడి సఫలము కాజాలదు. వారు తప్ప మిగతా అధికులు నా అడుగుజాడలపై నడుచుదురు. అల్లాహ్ దానికి అనుమతిచ్చి, ఇట్లనెను. నీ వెనుక నడిచేవారిని నేను నరకములో పడవేయుదును. కాని వెంటనే సందేశహరులను పంపు తన వ్యవస్థను ప్రారంభించి, సత్కార్యముల మార్గములను మానవునికి చూపెను. వారి సంస్కరణ పద్ధతులు కూడ తెలిపెను. తమ ఇహ,పరలోకమును చక్కదిద్దుకునే మార్గము కూడ సూచించెను. పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ అనేక చోట్ల షైతాన్ దాడులు, దాని సాకులు, కుట్రల నుండి అల్లాహ్ తఆలా మనలను హెచ్చరించెను. నేను పఠించిన ఈ సూక్తిలో కూడ అల్లాహ్ తఆలా మనకు ఇదే తెలిపెను. అల్లాహ్ తఆలా సర్వశ్రవణ సమర్థుడను పదముతో ఈ సూక్తి చివరలో విశ్వాసికి నమ్మకము కలిగించెను. కనుక అతని ద్వారములను కొట్టుము. అతన్ని పిలువుము, నిలకడతో పిలువుము. అతని ఆస్థానములో సదా దుఆలు చేయుము. సర్వజ్ఞుడైన ఆ దేవునికి తన దాసుల స్థితులు తెలుసు. నా దాసుడు వినమ్రతతో నన్ను పిలుచుచున్నాడని అతడు చూచినప్పుడు, ఇటువంటి విశ్వాసుని హృదయములో షైతాన్ దాడుల నుండి సురక్షితముగా యుండే శక్తి ప్రసాదించును. సత్కార్యముల అతి గొప్ప ప్రమాణములు అందుకొను అనుగ్రహము లభించుగాక! దుష్కార్యముల నుండి దూరముండే శక్తి అతనికి లభించుగాక!

స్వచ్ఛమైన దాసులగుటకు అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో ఒక ఉపాయము తెలిపెను. అనగా అశ్లీల, అయిష్టమైన ప్రతి విషయము నుండి తమను తాము రక్షించుకొనుము. అశ్లీల, అయిష్టమైన విషయము నుండి దూరమున్న వానిని అల్లాహ్ తఆలా కరుణించి పవిత్రము చేయును. అల్లాహ్ తఆలా పవిత్రము చేసిన వ్యక్తి పవిత్రుడగును.

ఇటువంటి పవిత్రుల వద్దకు షైతాన్ రాదు. షైతాన్ దాడి హఠాత్తుగా జరగదు. అతడు క్రమ క్రమంగా దాడి చేయును. ఒక్క చిన్న పాపమును మానవుని హృదయములో కలిగించి ఇంత చిన్న పాపముతో ఏమి కాదు, ఇదేదో పెద్ద పాపము కాదని ఆలోచన పుట్టించును. అనంతరం ఈ చిన్న చిన్న పాపములే పెద్ద మాపమును ప్రోత్సహించును. దోపిడీ, హత్యలే పెద్ద పాపములనబడుట అనివార్యము కాదు. సమాజ శాంతిని భంగపరచే ప్రతి పాపము పెద్ద పాపముగును. మానవుడు తాను ఏమి చేయుచున్నాడనే భావన అంతమైపోవును. అల్లాహ్ తఆలా షైతాన్‌ను ఎందుక సృష్టించినాడనే ప్రశ్న కొందరికి కలుగును. మొదటి రోజే అతని అహంకారమునకు శిక్షించి, అతన్ని ఎందుకు అంతము చేయలేదు. మొదటి రోజే షైతాన్‌ను అంతమొందించినచో ప్రపంచములో అశాంతి కలిగేదే కాదు. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. ప్రతి మానవునికి రెండు ఆకర్షణలు అనగా ఆకిర్షించు వస్తువులు గలవని ప్రతి ఒక్కరు ఒప్పుకొందురు. ఒకటి పుణ్యాకర్షణ, అతన్ని సత్కార్యముల వైపు ఆకర్షించును. రెండవది దుష్టాకర్షణ, అతన్ని దాష్కార్యము వైపు ఆకర్షించును. కొన్ని సార్లు మానవుని హృదయములో దుష్ట ఆలోచనలు కలుగునను విషయము అందరికి విధితమే. అప్పుడుతను పాపమునకు ఎలా ఆకర్షితుడగుననగా ఒకరు అతన్ని పాపము వైపు లాగినట్లు అనిపించును. ఇలాగే కొన్ని సార్లు సత్యాలోచనలు అతని హృదయములో పడును. అప్పుడతడు సత్కార్యము వైపు ఎలా ఆకర్షితుడగుననగా ఒకరు అతన్ని సత్కార్యముల వైపు లాగినట్లు అనిపించును. ఒక్కో సారి ఒక వ్యక్తి పాపము చేసి మరల సత్కార్యము వైపు ఆకర్షితుడగును. నేను దుష్కార్యము చేసితినని చాలా పశ్చత్తాపపడును. ఒక్కో సారి ఒక వ్యక్తి ఒకరిని దూషించి, కొట్టిన తరువాత పశ్చత్తాపపడును. నేనీ నీచమైన పని చేసినానని హృదయములో భావించుకొని అతనితో ఏదో పుణ్యము చేసి క్షమాపణ కోరును.

ప్రతి మానవునిలో యున్న ఈ రెండు శక్తులు, మీరు వాటిని రెండు శక్తులు లేదా రూహుల్ ఖుదుస్, షైతాన్ అని నామకరణం చేయవచ్చును. కాని ఈ రెండు స్థితులను మీరు నిరాకరించలేరు. మానవుడు తన కర్మలతో ప్రతిఫలము పొందుటయే వాటిని పుట్టించు ఉద్దేశము. ఎందుకనగా సత్కార్యములు చేయుటకు బద్ధుడై యుండి, దుష్కార్యముల పట్ల స్వాభావికముగా ద్వేషము కలిగించబడి యుండినచో సత్కార్యమునకు ఇసుమంత కూడ పుణ్యము లభించేది కాదు. ఎందుకనగా అది అతని స్వభావ ప్రత్యేకతై యుండును. కానిప్పుడు అతని స్వభావము రెండు ఆకర్షణముల మధ్య గలదు. అతడు సత్కార్య ఆకర్షణము పట్ల విధేయత వహించును, అందుకే దానికి బదులు అతనికి పుణ్యము లభించును.

నిస్సందేహముగా మానవుని హృదయములో రెండు రకాల ఆలోచనలు కలుగను. పుణ్యా లోచన, దుష్టాలోచన. ఈ రెండు ఆలోచనలు మానవుని జన్మలో భాగము కారాదను విషయము విధితమే. ఏ ఏ విషయముల వైపు షైతాన్ పిలుచును, ఎటువంటి మానవులు షైతాన్ అడుగుజాడలపై నడుచును, ఏ ఏ విషయములను అనుసరించి షైతాన్ అడుగుజాడల నుండి తప్పించుకోగలడో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. షైతాన్ అసత్యము, దౌర్జన్యము, రక్త సిక్త భావములు, ప్రదర్శన కర్మ, అహంకారము వైపు షైతాన్ ఆహ్వానించును. దానికెదురుగా సద్గుణములు సహనము, దైవములో లీనమగుట, వినమ్రత, విశ్వాసము, విజయము వంటివి అల్లాహ్ తఆలా ఆహ్వానములు. ఒక వైపు షైతాన్ ఆహ్వానించగా మరో వైపు అల్లాహ్ తఆలా పుణ్యముల వైపు ఆహ్వానించును. మానవుడు ఈ రెండు ఆకర్షణలలో పడియున్నాడు. అనగా రెండు రకాల ఆకర్షణలు, లాగే విషయములు గలవు. ఈ రెండిండిలో మానవుడు పడి యున్నాడు. ఎవరి స్వభావములో సత్కార్యము, అనుగ్రహ విషయము గలదో అతడు షైతాన్ వేల ఆహ్వానములు, ఆకర్షణలు యున్నను ఈ సత్య స్వభావము, రక్షణాత్మక ధోరణి శుభముతో అల్లాహ్ తఆలా అనుగ్రహముతో షైతాన్ వైపు పరుగెత్తే బదులు అల్లాహ్ తఆలా వైపు పరుగెత్తును. దైవములోనే తన నమ్మకము విశ్రాంతి పొందును.

ప్రతి విషయము కొరకు చిహ్నములు తప్పనిసరి. ఆయా చిహ్నములు అందులో లేనంత వరకు దానిని నమ్మలేము. ఇదే విధముగా విశ్వాసమునకు చిహ్నములు గలవు. మానవునిలో విశ్వాసము ప్రవేశించినప్పుడు వెంటనే అల్లాహ్ తఆలా వైభవము అనగా పవిత్ర గొప్పతనము, ఆడంబర విధి, అన్నిటి కంటే మించి లాఇలాహ ఇల్లల్లాహ్ స్వచ్ఛమైన భావము ప్రవేశించును. తుదకు అల్లాహ్ తఆలా అతనిలో తిష్ట వేయును. షైతాన్ జీవితముపై ఒక మరణము వచ్చును. పాప స్వభావము మరణించును. ఈ స్వభావ అనుగ్రహము వలన విశ్వాసము సరియైనచో పాప స్వభావము మరణించును. షైతాన్ జీవితముపై మరణము వచ్చినప్పుడు ఆధ్యాత్మిక జీవిత శాఖ జన్మించును. ఈ సమయములోనే మానవుడు మరల దేవుని వాడగును.

పాపములు రెండు. ఒకటి ఆదమ్ చేసెను. కాని ఆదమ్‌లో గర్వము లేకుండెను. అందుకే దైవాస్థానములో తన పాపమును ఒప్పుకొనెను. అతని పాపము క్షమించబడెను. అందుకే మానవుడు పశ్చత్తాపము వలన

క్షమించబడునని ఆశించబడెను. గర్వము లేనిచో, పాపములను ఒప్పుకొని, పశ్చత్తాపపడి, అల్లాహ్ తఆలాతో క్షమాపణ కోరినచో క్షమించబడును. క్షమించబడునని ఆశించబడును. కాని షైతాన్ పాపము చేసి గర్వమునకు పాల్పడి, శాపమునకు గురయ్యెను. గర్వితుడు అనవసరముగా తన కొరకు లేని విషయమును సిద్ధము చేసుకొనును. గొప్పతనము దేవుని కొరకే. గర్వము ప్రదర్శించక, వినమ్రత చూపిన వారు వృధా చేయబడరు. కనుక గర్వము నుండి దూరముండుము.

ఈ విశిష్టతను విశ్వాసుడు అవలంభించవలెను. లేనిచో షైతాన్ అడుగుజాడలపై నడుచును. కొన్ని సార్లు గర్వమును మానవుడు తెలుసుకోలేడు. అందుకే సున్నితముగా దీని గురించి మనము ఆత్మ పరిశీలిన చేసుకోవలెను. షైతాన్ ఏ ఏ విధముగా మానవున్ని వశపరచుకొనుటకు సాకులు వెతుకును. దీని గురించి ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మానవుని కర్మల నుండి పాపములు దూరమైనచో అనగా ఎటువంటి పాపము చేయనిచో, పాపము అనబడు ఏ కార్యము చేయనిచొ కన్ను, చెవి, ముక్కు వరకే యుండవలెనని షైతాన్ ఆశించును. బాహ్యముగా ఎలాంటి పాపము చేయకున్నను మానవుని కన్నులో తిష్టవేయుటకు, చెవిలో తిష్టవేయుటకు, ముక్కులో తిష్ట వేయుటకు షైతాన్ కోరును. అక్కడ అతనికి సఫలము లభించనప్పుడు కనీసం హృదయములో యుండాలని ప్రయత్నించును. కొందరికి పాపము చేయుటకు అవకాశములు లభించవు, లేదా ఏదో భయముతో చేయరు. బాహ్య రూపంలో ఎలాంటి పాపము లేదు, అయినను ఏదో ఒక కారణముతో అతనిలో పాప బీజము పెట్టి, అతని హృదయములో తిష్ట వేయుటకు ప్రయత్నించును. కాని దేవుని భీతి గల హృదయములో షైతాన్ ప్రభుత్వము కొనసాగదు.

అందుకే దేవుని భీతి మానవుని హృదయములో కలుగుటయే అసలు విషయము. దేవుని భీతి యున్నచో మానవుడు అనేక పాపముల నుండి దూరముండును. ఒక దొంగ కూడ దొంగతనము చేయును, అతన్ని ఒక బాలుడు కూడ చూచుచున్నాడని అతనికి తెలిసినచో, ఆ బాలుని భయము కూడ అతనికుండును. అందుకే మనము చేయుచున్న ప్రతి పని సమయమున దేవుడు మన ప్రతి పనిని చూచున్నాడని మన మనసులో లేనంత వరకు పాపముల నుండి దూరముండలేము. మానవుని వెంట సదా రెండు శక్తులు యుండును. ఒకటి దైవదూత, మరొకటి షైతాన్. ఒక రకంగా అతని పాదములో రెండు తాళ్లు గలవు. దేవదూత సత్కార్యము, పుణ్యమును ప్రోత్సహించుచు సహకరించును. పవిత్ర ఖుర్ఆన్‌లో ایدھم بروح منه అనగా తన వాక్యమును పంపి అని గలదు. షైతాన్ పాపమును ప్రోత్సహించును. పవిత్ర ఖుర్ఆన్‌లో یوسوس అనగా అనుమానములు పుట్టించునని వచ్చినది. ఈ రెండింటిని నిరాకరించరాదు. అంధకారము, కాంతి రెండు కలిసి యున్నవి. షైతాన్ ఎలా అనుమానములు కలిగించునో వివరించుచు వారిట్లనిరి. అనుమానము నుండి ఎలా తప్పించుకోవాలో ఒక సామెత ఇచ్చెను. అనగా ఈ ధనికులు మన అవసరాలను ఎలా పూర్తి చేయగలరు లేదా దేవుడు తప్ప మరెవ్వరైనా మన అవసరాలను పూర్తి చేయగలరా. వారిట్లనిరి. అందుకే మానవునల నిజమైన దేవుని శరణము కోరవలెనని తెలిపెను. మానవునల నిజమైన దేవుని శరణము నేను పొందాలని దుఆ చేయుమని అల్లాహ్ తఆలా సూచించెను. అనంతరం ప్రాపంచిక రాజులు, పాలకులను మానవుడు స్వయంభువు అని అనడం మొదలు పెట్టును. అందుకే మానవుల రాజు అల్లాహ్‌యే అని అనెను. ప్రజల అనుమామనముల వలన ప్రాణులను దేవునికి సమానముగా భావించడం మొదలు పెట్టెదరు. వారితోనే భయము, ఆశ కలిగి యుందురు. అందుకే మానవుల ఆరాధ్యుడు అల్లాహ్‌యేనని అనెను. మీ ఆరాధ్యుడు అల్లాహ్‌యే. ఇవి మూడు అనుమానములు. వీటిని దూరము చేయటుకు అన్నాస్ అధ్యాయములో ప్రస్తావించిన ఈ మూడు తంత్రములు గలవు. ఈ అనుమానములను పుట్టించి వెనుదిరిగేది షైతానే.

ఎట్టి పరిస్థితిలోనైనా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనివ్వవలెనని తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. రెండు రకాల ప్రజలు యుందురు. ఒకరు ఇస్లాంను స్వీకరించి ప్రపంచ వ్యాపారములలో నిమగ్నమగుదురు. షైతాన్ వారి తలలపై స్వారీ చేయును. వ్యాపారము చేయుట నిషేధమని నా ఉద్దేశము కాదు. అనుచరులు వ్యాపారము కూడ చేసేవారు. కాని ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు. వారు ఇస్లాంను స్వీకరించి హృదయములను నింపి వేయు ఇస్లాం గురించి నిజమైన విద్యను పొందిరి. ఈ కారణము వల్లనే ఏ మైదానములో వారు షైతాన్ దాడికి గురి కాలేదు. సత్యమును బహిర్గత పరచుటకు ఏ విషయము అవరోధముగా మారలేదు.

కనుక మనము ఈ కాల ఇమామ్, దైవ సందేశహరుడు, మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ మనలను పిలుచు మార్గముల వైపు తీసుకెళ్లే వ్యాపారము మనము చేయవలెను. తద్వారా మనము షైతాన్ అడుగుజాడల నుండి తప్పించుకోవలెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుచు బాధాకర శిక్ష నుండి తప్పించుకోగలము.

గుప్త పాపముల నుండి తప్పించుకొనుమని తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఎవరైనా బాధలలో చిక్కుకున్నప్పుడు తుదకు తప్పు మానవునిదే తేలును. బాధలలో చిక్కుకొన్న తరువాత ఈ బాధ అల్లాహ్ తఆలా తరపున వచ్చినదని అనుట భావ్యము కాదు. తప్పు మానవునిదే. దేవుని తప్పు కాదు. కొందరు బాహ్యాముగా చాలా పుణ్యులుగా కనిపింతురు. అతనిపై ఎందుకు ఆపద వచ్చినదని, లేదా ఏదేని పుణ్యమాచరించుటకు ఎందుకు నోచుకోలేదని మానవుడు ఆశ్చర్యపడును. వాస్తవానికి అతని గుప్త పాపములుండును. అవి అతన్ని ఇక్కడికి చేర్చియుండును. అల్లాహ్ తఆలా అతిగా క్షమించును, విస్మరించును. అందుకే మానవుని గుప్త పాపములు ఎవరికి తెలియవు. వాస్తవానికి గుప్త పాపములు బాహ్య పాపముల కంటే నీచముగా యుండును. పాపముల స్థితి కూడ వ్యాధుల మాదిరిగానే యుండును. పెద్ద వ్యాధులను ప్రతి ఒక్కరు చూచెదరు. ఫలానా వ్యాధి అని బాహ్య వ్యాధిని గుర్తించును. కాని కొన్ని అంతర వ్యాధులుండును. నన్ను ఫలానా ప్రమాదము ఆవహించుచున్నదని రోగికి కూడ తెలియదు. ఇదే విధముగా జ్వరము కూడ కొన్ని సార్లు వైద్యునికి అంతుపట్టదు. తుదకు అది భయానక స్థితికి చేరును. కొన్ని సార్లు చివరి దశలో తెలియును. కొన్ని సార్లు కేన్సర్ రోగులు బాహ్య రూపంలో ఆరోగ్యముగా తిరుగుదురు కాని అకస్మాత్తుగా కేన్సర్ చికిత్స చేయలేని దశకు చేరుకున్నదని తెలియును. పూర్తిగా వ్యాపించి నెలలోపే మానవుడు అంతమగును.

వ్యాధి తెలియనట్లే మానవుని అంతర పాపములు క్రమ క్రమంగా అతన్ని నాశనము వరకు చేర్చును. అల్లాహ్ తఆలా తన దయతో కరుణించుగాక! పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు వచ్చెను. قد افلح من زکٰها తన మనసును పవిత్రము చేసుకున్న వ్యక్తి సఫలమయ్యెను. కాని పవిత్ర మనసు కూడ ఒక మరణమే. నీచమైన ప్రవర్తనలన్నిటిని వీడనిదే అనగా షైతాన్ నడిపించదలచిన అశ్లీల, అయిష్టమైన ప్రపర్తనలు, వృధా, పనికిమాలిన ప్రవర్తనలు వీడనిదే పవిత్ర మనసు ఎక్కడ లభించును. అల్లాహ్ తఆలాకు ఇష్టము లేని ప్రతి విషయము అయిష్టమైనదే. నీచమైన ప్రవర్తనలను వీడనంత వరకు పవిత్ర మనసు ఎక్కడ లభించును. ప్రతి వ్యక్తిలో ఏదో ఒక దుష్టత్వ బీజము యుండును. అదే అతని షైతాన్. దానిని హతమార్చనిదే పని పూర్తి కాదు. ఇంతుకు ముందు ప్రస్తావించినట్లు మనకు ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా శరణము అవసరముండును. తమ ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. షైతాన్‌ను చంపుటకు ఎలా అడుగు వేయాలో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సందేశహరులు దైవ స్వరూపులు. సందేశహరుల స్వరూపులే నిజమైన ముస్లింలు. అనుచరులు ఈ రహస్యమును బాగుగా తెలుసుకొని యుండిరి. వారు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో ఎలా నిమగ్నమై, లీనమైరనగా వారి ఉనికిలో మరేమి మిగలలేదు. వారిని చూచిన వారు వారిని లీనమైనట్లు పొందెను. అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుటలో ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును అవలంభించుకొనుటలో లీనమైరి. కనుక నేడు కూడ గుర్తుంచుకొనుము. గౌరవ అనుచరులలో గల లీనము, విధేయత నేటి కాలములో ప్రవేశించనంత వరకు అభిమానులు, విశ్వాసులలో చేరు ప్రకటన నిజము, సమంజసము కాజాలదు. అల్లాహ్ తఆలా మీలో తిష్టవేయనంత వరకు, అల్లాహ్ తఆలా చిహ్నములు మీలో బహిర్గతము కానంత వరకు షైతాన్ ప్రభుత్వ జోక్యము యుండునని గట్టిగా గుర్తుంచుకొనుము.

మనము వినమ్రతతో అల్లాహ్ వారమగుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అన్ని అశ్లీల, అయిష్టమైన వాటి నుండి దూరముందుము గాక! తమ మనసును పవిత్రము చేసుకొనుటకు ప్రయత్నించుదుము గాక! అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుదుము గాక! సదా మన చూపు దేవునిపై యుండుగాక! అతడే మన పోషకుడు. సదా అతని యజమాన్యము మన హృదయములను పాలించుగాక! అతడే మన ఆరాధ్యుడు. అతన్ని మనము సదా స్మరించువారమగుదుము గాక! షైతాన్ అడుగుజాడలపై నడవకుండా యుందుము గాక! అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్) ❁❁❁

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................

..............................................................

..............................................................